# జై శ్రీమన్నారయణ

సాధన లోంచి కొన్ని పద్యాలు:
కవి: శ్రీమాన్ అద్దంకి శ్రీరంగాచార్యులు:

శరణాగతి:

సీస పద్యము:

1.
చనుగుబ్బపైటలో సవరించు కలికి నా
కనుదోయికిని జిక్క గగురుగొల్పు
వనసీమ విహరించు వయ్యారి సొగసునే
వీక్షింప మనసేమొ వివశమగును
భరతనాట్యముజేయు పద్మాక్షిహొయలునే
గమనింప నా గుండె గంతువేయు
'పరమార్చనాలు జేయు వనిత సూడిగములు
మధురంపు రవళలు మరులుగొల్పు

తేటగీతి:

1.
నాకలోకమ్మునను గూడ నాతిగలదు
ఎందుజూచిన నతివేణు లందుగలరు
మదను బాణాగ్నిసైరింప మార్గమందు
శక్తి దయసేయు మహాదేవ! శరణు! శరణు!

సీస పద్యము:

1.
దేవళమునకు నేదేవితా జనుచును
పేదవానికి పైస విసరలేను
ఫలహారశాలలో పట్టుతో మెక్కనే
'భిక్షువు ' చేజాప విసరికొడుదు

పెండ్లి పందిరిలోన పిందు జేయుచు నేను
పీధిలో నరపుల పినగజాల
బంగారి తొడగులు భార్యకు గప్పినే
నంధబాలికగోడు నందుకొనను

తేటగీతి:

1.
ఆర్తనాదాలు పీనుల నలము కొనవు
రాతిగుండియనాది, కిరాతుడనేను
స్వార్ధతిమిరంబు ఛేదింప సాధనమున
శక్తి దయసేయుమోదేవ! శరణు! శరణు!

తేటగీతి:

2.
నేను నీలోనె యుండగా కానకిటుల
నచ్చుటచ్చుట పెదుకుచు నడరుటేల?
బిడ్డనూయలోనుంచి బెదిరి బెదిరి
వాడవాడల గాలించు వనితవోలె.

3.
నేను నీలోనె యుండగా నీవదేల
పిరికి మాటలు పలికుచు భీతిజెంద
తల్లిడొక్కన పిలపించి తల్లడిల్లు
పీడకలనేదో కన్నట్టి బిడ్డవోలె.

<u>దౌర్బల్యములు కవిత నుంచి కొన్ని పద్యాలు:</u>

సీస:

1.
మేల్కొన్నవెంటనే మేలైన కాఫీని
అర్ధాంగి ప్రేమ నా కంద జేయ
గోల్డుటిప్పు గలట్టి 'గోల్డుఫ్లేకా' కటినే

వెలిగించిన వేడిరాదు
ఘాటైన 'కారా' ను కరకర నమలంగ
కండ్లుతిరుగక నాకు కరుకులేదు
పొగరైనపొడుమును పూరించి నేపీల్చ
మెదడెల్ల కంపించి మెలుకువయగు

తే.

1.
నాదు యంత్ర మాడించంగ నాల్గుదిశల
మీటలెన్నెన్ని కలవయ్య! మీకు నేను
చెప్పుచున్నాను నాగోడు సిగ్గువీడి
విషయశృంఖలల్ ఛేదించు విధములేద?

తే.

2.
తలపు కలిగినవెంటనే వలపుమాని
కాలహరణము జేయక గంతువేసి
మానదలచిన యలవాటు మానుమయ్య
యాలసించిన నమృతమే యగును విషము.

తే.

3.
తొందరేల కాసిమ్మర తొందరేల
యనుచు కూర్చున్న నేపని యసలు నీవు
చేయలేవు నీ జన్మలో జేయలేవు
తలచి నప్పుడె జేయుమీ తాతపెండ్లి!

తే

4.
బుద్ధి పెడదారికిసిలాగ బుజ్జగించి
పెంకెపాపను లాలించి పెద్దవోలె
నాటపాటల సవ్వడి నలయజేసి
మంచిమార్గాన దానిని మలపుమయ్య.

## ప్రణయము లో కొన్ని కవితలు:

సీ.

1.
'పల్లాండు పల్లాండు పల్లాయి రత్తాండు '
మండపంబతయు మారు మ్రోగె
పులిహోర ఘుమఘుమల్ పురమంత వ్యాపింప
పరుగు పరుగున వచ్చిరి పౌరజనులు
బాల బాలికలంత బాదమాకులు బట్టి
బారు గూర్చిండిరి బట్టబయల,
'హెచ్చరిక ' యనుచు హెచ్చైన స్వాములు
స్థాయి గూర్చిండిరి స్థావరముల,

తే.

2.
పట్టెడెసియు పులిహోర పెట్టె స్వామి
లొట్టలేసి నే తినుచుండ రుచులు మరిగి
నన్నుజూచి యదియెవరో నవ్వినటుల
తలచి నే జూచినా నొక తరుణినపుడు.

సీ.

3.
లేలేతచనుగుబ్బ లీలగా పైటలో
దాచిన దాగక దనరుచుండె
దట్టమౌ మేఘాల దప్పించి వెలిబారు
చందురు సిరసించు సకియమోము
కనుదోయి ధగధగల్ కాటుకన్ ఛేదించి
దశదిశల్ వ్యాపించె తారలటుల
అడుగువేసినజాలు నందాలు చిందించు
అంచల తలపించె నామెనడలు

తే.

4.
వనజభవుడు డెచట గడించె తనదు శిల్ప
నైపుణి నటంచు ననిపించె నాదుకపిత
పూని చదవలేటి పెల్లుపై పొరలివచ్చె
నామె అందము వీక్షింప నాశువగుచు.

తే.

5.
స్వర్గముననుండి అదటున పరువులెత్తి
దారి దప్పి పృధివిపైన జారిపడ్డ
దేవతా కన్యవలె యింత తేజములుకు
నాతి మీదను నాచూపు నాటిపోయె.

తే.

6.
మేలుకొన్న కలలుకన్న వాలుకన్ను
దాని కన్ను నేను కనుదు, దాని కన్న
దేసి గన్న నాదు కనులు తన్నుకొనును,
దాని మిన్న నేను కనన్ను తన్నుకొన్న.